మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 80
పేజీలు : 3

గురువారం
09.10.2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ


మండల / నియోజక వర్గం /
జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్
ఏజెంట్లు కావలెను

కేంద్రప్రభుత్వ డిజిటల్ మీడియా (2021) గైడ్ లైన్స్‌కి లోబడి నిర్వహణలో ఉన్న జీఎస్టీ లైసెన్స్ కలిగిన టీమీడియా (డిజిటల్) లో పని చేయడానికి మండల / నియోజక వర్గం / జిల్లా స్థాయి విలేకరులు / మార్కెటింగ్ ఏజెంట్లు కావలెను.

అనుభవం ఉన్న వారికీ ప్రాధాన్యత, కొత్త వారికీ అవకాశం కలదు.
వివరాలకు కోసం : 8919710365, 7382990365, 8498972434 కాల్ / మెసెజ్ చేయండి.

GSTIN:36FDKPS1308P1ZX
టి-మీడియా
సామాజికం ... ప్రజల పక్షం...
Spot Speed NEWS
epaper,www.tmedia.net.in YouTube facebook

# బీసీ రిజర్వేషన్ల పై..
# స్టే విజ్ఞప్తి





- పరిగణనలోకి తీసుకోని హైకోర్టు
- విచారణ నేటికి వాయిదా
- నోటిఫికేషన్ జారీపై ఏమీ చెప్పని హైకోర్టు

**టి మీడియా, అక్టోబర్ 8, హైదరాబాద్ బ్యూరో:** బీసీ రిజర్వేషన్ల అంశంపై ఉత్కంఠ కొనసాగుతోంది. జీవో నెంబర్ 9ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై విచారణను హైకోర్టు నేటికి వాయిదా వేసింది. మధ్యాహ్నం 2.15 గంటలకు విచారణ జరపనుంది. తొలిరోజు సుదీర్ఘంగా జరిగిన వాదనల్లో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేస్తోందని పిటిషనర్లు వాదించారు. రాజకీయాలకు అతీతంగా బీసీ రిజర్వేషన్లకు మద్దతు లభించిందని గుర్తుచేసిన ప్రభుత్వం తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ శాసన వ్యవస్థ చేసిన చట్టాన్ని ఎవరూ ప్రశ్నించలేరని వాదించారు. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైందన్న సింగ్వీ ఎన్నికల ప్రక్రియలో కోర్టులు జోక్యం చేసుకోవద్దని తీర్పులున్నాయని వాదించారు. బీసీ రిజర్వేషన్ల పెంపు జీవోను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టులో విచారణ జరిగింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసి జీవో నంబర్ 9ను సవాల్ చేస్తూ మాధవరెడ్డి అనే వ్యక్తి పిటిషన్ దాఖలు చేయగా బీసీల రిజర్వేషన్లకు అనుకూలంగా, వ్యతిరేకంగా పలు ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలయ్యాయి. బీసీ సంఘం నేతలు ఆర్.కృష్ణయ్య, వీహెచ్‌తో పాటు పలువురు బీసీ నేతలు ఈ ఇంప్లీడ్ పిటిషన్లు దాఖలు చేశారు. వీటన్నింటిపై ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనం విచారించింది. విచారణ సందర్భంగా పిటిషనర్ల తరపు న్యాయవాదులతో పాటు ప్రభుత్వం తరపు న్యాయవాదులూ బలమైన వాదనలు వినిపించారు.

### పిటిషనర్ల వాదనలు

తొలుత వాదనలు వినిపించిన పిటిషనర్ల తరపు న్యాయవాదులు నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వం రిజర్వేషన్లు అమలు చేస్తోందని వాదించారు. రిజర్వేషన్లు 50 శాతానికి మించొద్దని రాజ్యాంగం చెబుతుందన్న పిటిషన్ల తరపు న్యాయవాదులు తెలంగాణ ప్రభుత్వం బీసీలకు కల్పించిన 42 శాతం రిజర్వేషన్లతో మొత్తం కోటా 67 శాతానికి చేరిందని వాదించారు. బీసీల కులగణనకు సంబంధించి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ నివేదిక సైతం పారదర్శకంగా లేదని పేర్కొన్నారు. మహారాష్ట్రలో రిజర్వేషన్లు 50శాతం దాటితే సుప్రీంకోర్టు కొట్టివేసిందని గుర్తు చేశారు. రిజర్వేషన్లు పెంచుకునే అధికారం ప్రభుత్వానికి ఉన్నా 50 శాతం మించరాదని గుర్తు చేశారు. విద్యా, ఉద్యోగాల్లో 50 శాతం దాటినా పొలిటికల్ రిజర్వేషన్ పెంచరాదని పిటిషనర్ల న్యాయవాది వాదించారు.

### అప్పట్లో రిజర్వేషన్ల పెంపును కొట్టేశారు

బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్లు అంటున్న ప్రభుత్వం బీసీ డెడికేషన్ కమిషన్ రిపోర్టును బహిర్గతం చేయలేదని పేర్కొన్నారు. 42 శాతం రిజర్వేషన్లపై శాస్త్రీయ ఆధారాలు చూపలేదన్నారు. 2011 జనాభా ఆధారంగా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు వర్తింపజేసిన సర్కారు ఎస్సీ, ఎస్టీల జనాభా పెరిగిందా? తగ్గిందా? అనే లెక్కల్ని పరిగణలోకి తీసుకోకుండా బీసీ రిజర్వేషన్లను ఎలా ఖరారు చేస్తారంటూ వాదించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే కోర్టు కొట్టివేసిందని గుర్తు చేశారు. రాజ్యాంగ బద్ధంగా ఎన్నికల నిర్వహణకు తాము వ్యతిరేకం కాదన్న పిటిషనర్ల న్యాయవాది రాజ్యాంగ విరుద్ధంగా ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. జీవో నెంబర్ 9 ద్వారా పంచాయతీరాజ్ చట్టసవరణ జరిగినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం పేర్కొనటం లోపభూయిష్టమన్న పిటిషనర్ల న్యాయవాది జీవో 9లో పంచాయతీరాజ్ చట్టం ప్రస్తావనేలేదని పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రజలను తప్పుదోవపట్టిస్తోందన్న ఆయన, ప్రభుత్వం చెప్పిన విధంగా నడుచుకోవటం సరికాదన్నారు. ప్రభుత్వమే నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే రాష్ట్ర ఎన్నికల సంఘం అభ్యంతరం చెప్పొచ్చు కానీ ఏకంగా జీవో ఆధారంగా షెడ్యూల్ సైతం విడుదల చేశారని వాదించారు.

### జీవో నెంబర్ 9పై స్టే ఇవ్వాలని కోరడం సరికాదు

రాష్ట్ర ప్రభుత్వ తరుపున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది ఏఎం సింఘ్వీ రాజకీయాలకు అతీతంగా బీసీ రిజర్వేషన్లకు మద్దతు లభించిందని గుర్తు చేశారు. శాసన వ్యవస్థ చేసిన చట్టాన్ని ఎవరూ ప్రశ్నించలేరని ఏ సవరణ చేసినా, చట్టం చేసినా శాసన వ్యవస్థదే నిర్ణయమని వాదించారు. ప్రజల సంక్షేమ కోసం నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉంటుందన్న సింఘ్వీ, బీసీ డెడికేషన్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను 50 శాతం కంటే ఎక్కువ పెంచొచ్చని కోర్టు దృష్టికి తెచ్చారు. జీవో నెంబర్ 9పై స్టే ఇవ్వాలని కోరడం సరికాదన్న సింఘ్వీ సమగ్ర గణన ద్వారా కులాల లెక్కలు లభించాకే ప్రభుత్వం రిజర్వేషన్లపై ముందుకొచ్చిందని వాదించారు. సామాజిక ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ, కులగణన సర్వే ఆధారంగా బీసీ డెడికేషన్ కమిషన్ అందించిన నివేదిక ఆధారంగానే బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించిందని కోర్టు దృష్టికి తెచ్చారు. 2018లో అప్పటి సర్కారు ఈ కసరత్తు చేయకపోవటం వల్లే అడ్డంకులు ఏర్పడ్డాయని గుర్తు చేశారు.

### ఆర్టికల్ 200ను దుర్వినియోగం

బీసీ బిల్లు గవర్నర్ వద్ద ఆరు నెలలుగా పెండింగ్‌లో ఉందన్న సింఘ్వీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 200ను దుర్వినియోగం చేస్తున్నారని కోర్టు దృష్టికి తెచ్చారు. గవర్నర్లు బిల్లులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని, శాసన వ్యవస్థ చేసిన చట్టాలను త్రిశంకు స్వర్గంలో ఉంచుతున్నారని పేర్కొన్నారు. తమిళనాడులో ఒక బిల్లు ఐదేళ్లు గవర్నర్ వద్దే ఉందని గుర్తుచేసిన సింఘ్వీ, ప్రజల ద్వారా ఎన్నికైన సభ్యులు చేసే చట్టాలను ఆమోదించకపోతే ఎలా అని ప్రశ్నించారు. సమగ్ర అధ్యయనం చేశాకే బీసీ బిల్లుపై జీవో తెచ్చారని, ఈ సమయంలో స్టే ఇవ్వడం కూడా సరికాదని పేర్కొన్నారు. పూర్తి వాదనలు విన్న తర్వాతే జీవో నెంబర్ 9 పై నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని, ఎన్నికల ప్రక్రియలో కోర్టులు జోక్యం చేసుకోవద్దని తీర్పులున్నాయని సింఘ్వీ వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న సీజే ధర్మాసనం విచారణను గురువారము మధ్యాహ్నానికి వాయిదా వేసింది. స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ జారీపై పిటిషనర్ స్టే కోరారు. స్థానిక ఎన్నికలకు నోటిఫికేషన్ జారీపై హైకోర్టు ఏమీ చెప్పలేదు. కానీ షెడ్యూల్ ప్రకారం రేపు స్థానిక సంస్థల తొలి విడత ఎన్నికల నోటిఫికేషన్ వెలువడనుంది. అయితే రేపు హైకోర్టులో వాదనల దృష్ట్యా నోటిఫికేషన్ జారీపై ఉత్కంఠ నెలకొంది.

### ఏజీతో మంత్రుల సమావేశం

అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డితో బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, కొండా సురేఖ సమావేశమయ్యారు. ఏజీతో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే శంకర్, ఇతర నేతల భేటీ అయ్యారు. హైకోర్టులో ఇవాళ జరిగిన సుదీర్ఘ వాదనలపై ఏజీతో బీసీ నేతలు చర్చించారు.



## ఈ రెండు దగ్గు మందులు
## అమ్మకండి

మిగతా 3లో..

ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం

## సీఎం సొంతూరు మీదుగా
## రైల్వే లైన్!
### వేగంగా కల్వకుర్తి-మాచర్ల పనుల



**టి మీడియా, అక్టోబర్ 8, హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల మధ్య నూతన మార్గంలో రైల్వే అనుసంధానత కోసం ప్రతిపాదిత కల్వకుర్తి–మాచర్ల ప్రాజెక్టుకు సంబంధించిన చర్యలు వేగవంతం అవుతున్నాయి. దీని ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతి ఇవ్వాలని కోరుతూ రైల్వే బోర్డుకు దక్షిణ మధ్య రైల్వే లేఖ రాసింది. ముందుగా ఈ ప్రాజెక్టు దూరం 100 కిలోమీటర్లు ఉండగా, అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు. అయితే తాజా ఎలైన్?మెంట్?తో ఈ దూరం కాస్త పెరిగి 126 కిలోమీటర్లు అయింది. దీంతో అంచనా వ్యయం రూ.2,520 కోట్లకు పెరిగింది. ఈ లెక్కన ఒక్కో కిలోమీటర్?కు రూ.20 కోట్లు ఖర్చు అవుతుంది.తెలంగాణలోని కల్వకుర్తి నుంచి ఆంధ్రప్రదేశ్?లోని మాచర్ల వరకు ఈ రైల్వే ప్రాజెక్టును మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి జులైలో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్?కు విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో దక్షణ మధ్య రైల్వే నుంచి రైల్వే బోర్డుకు లేఖ వెళ్లింది. కల్వకుర్తి–మాచర్ల ప్రతిపాదిత ప్రాజెక్టు మార్గంలో సీఎం రేవంత్ రెడ్డి స్వగ్రామం కొండారెడ్డిపల్లి కూడా ఉంది. ఈ లేఖతో కల్వకుర్తి మాచర్ల ఫైనల్ లొకేషన్ సర్వే (ఎఫ్?ఎల్?ఎస్?)కు, ప్రాజెక్టు నిర్మాణ దిశగా కీలక ముందడుగుపడే అవకాశం ఉంది. ఎక్కడెక్కడ రైల్వే స్టేషన్లు ఏర్పాటు చేయాలి. ఈ మార్గంలోని భౌగోళిక పరిస్థితులు, ఇంజినీరింగ్ అంచనాలను ఖరారు చేసే తుది దశే ఫైనల్ లొకేషన్? సర్వే.

**తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి ఊతం**

ఈ ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వమే 100 శాతం నిధులతో చేపట్టాలని సీఎం కోరారు. కల్వకుర్తి–మాచర్ల మార్గానికి ఎఫ్?ఎల్?ఎస్? మంజూరై ఆ తర్వాత కేంద్రం నిధులిస్తే ఈ ప్రాజెక్టు పట్టాలెక్కి తెలుగు రాష్ట్రాల మధ్య రవాణా, వ్యాపారం, పర్యాటకరంగాలకు ఊతం లభిస్తుంది. కల్వకుర్తితో పాటు దేవరకొండ, మల్లేపల్లి, చలకుర్తి వంటి ప్రాంతాలకు రైల్వే కనెక్టివిటీ వస్తుంది. తెలంగాణ నుంచి మాచర్ల మీదుగా గుంటూరుకు రైలు మార్గం అనుసంధానం అవుతుంది. ఇది తెలంగాణ, ఏపీ మధ్యలో మరో కీలక మార్గం అవుతుంది. ఈ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి ఆమోదం కోసం ఏపీ ప్రభుత్వంతోనూ మాట్లాడాలని తెలంగాణ సర్కారు నిర్ణయించినట్లు సమారం.

**ఎలైన్‌మెంట్ ఇలా :**

కల్వకుర్తి నుంచి కొండారెడ్డిపల్లి – వంగూరు – కందుకూరు – దేవరకొండ – మల్లేప్లలి – పెద్దఅడిశర్లపల్లి – చలకుర్తి – నెల్లికల్ – విజయపురి (నాగార్జునసాగర్ సమీపం) – కొత్తూరు మీదుగా మాచర్ల వరకు ఉంటుంది.

**మహబూబాబాద్?లో మెగా మెయింటెనెన్స్ డిపో**

దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలోని తెలుగు రాష్ట్రాల్లో సరుకు రవాణా రైళ్ల నిర్వహణ సదుపాయాల విస్తరణ, కొత్తగా మెగా మెయింటెనెన్స్ డిపో ఏర్పాటుకు రూ.1,361 కోట్లు విలువైన నిధులు మంజూరయ్యాయి. 'అంబ్రెల్లా వర్క్స్' కింద మంజూరు చేస్తూ ద.మ.రైల్వే మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో ఉమ్మడి వరంగల్ జిల్లా మహబూబాబాద్?లో రూ.908.15 కోట్లతో 'మెగా మెయింటెనెన్స్ డిపో' ఏర్పాటు చేయనున్నారు. దీంతో పీరియాడికల్ ఓవర్?హాలింగ్, రెగ్యులర్ ఓవర్?హాలింగ్, సిక్?లైన్?, ట్రైన్ ఎగ్జామినేషన్ వంటి కీలకమైన సదుపాయాలు రానున్నాయి. ద.మ.రైల్వేజోన్?లో ఈ తరహా మెగా మెయింటెనెన్స్ డిపో రావడం ఇదే తొలిసారి. సరుకు రవాణా రైళ్లకు సంబంధించి అన్నిరకాల నిర్వహణ పనులు ఇక్కడ చేపడతారు.

## తెలంగాణలో రెండురోజులు
## భారీ వర్షాలు..
### హెచ్చరించిన ఐఎండీ



**టి మీడియా, అక్టోబర్ 8, హైదరాబాద్:** తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్ జారీ చేసింది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి గల్ఫ్ ఆఫ్ మన్నార్ వరకు తెలంగాణ, రాయలసీమ, ఇంటీరియర్ తమిళనాడు మీదుగా సగటు సముద్రమట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తు వరకు ద్రోణి కొనసాగుతుందని పేర్కొంది. ఒడిశా ఉత్తర తీర ప్రాంతం నుంచి తెలంగాణ వరకు ఇంటీరియర్ ఒడిశా, దక్షిణ ఛత్తీస్‌గఢ్ మీదుగా సగటు సముద్రమట్టానికి 1.5 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని పేర్కొంది. నైరుతి బంగాళాఖాతం తమిళనాడు తీరంలోని ఉపరితల ఆవర్తనం నుంచి కోస్తా కర్నాటక వరకు తమిళనాడు, రాయలసీమ, దక్షిణ ఇంటీరియర్ కర్నాటక మీదుగా సగటు సముద్రమట్టానికి 3.1 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి కొనసాగుతుందని పేర్కొంది.ఈ క్రమంలో బుధవారం నల్గొండ, వనపర్తి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. అలాగే, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్ తదితర జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వానలు పడే అవకాశాలు ఉన్నాయని హైదరాబాద్ వాతావరణశాఖ హెచ్చరించింది. గురువారం కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, నాగర్ కర్నూల్, వనపర్తి, జోగులాంబ గద్వాల జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడే అవకాశాలున్నాయని వాతావరణశాఖ హెచ్చరించింది.

## మంత్రి అడ్లూరికు
## క్షమాపణలు చెబుతున్నా

- మంత్రి పొన్నం ప్రభాకర్
- వివాదంపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ సమావేశం

మిగతా 3లో..

## రెండున్నరేళ్లుగా
## నకిలీ మద్యం దందా!



- ఎక్స్‌ట్రా న్యూట్రల్ స్పిరిట్‌ను వాడినట్లు గుర్తింపు

మిగతా 3లో..

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తున్నారా?




## • ఆస్తులు, అప్పుల గుట్టు విప్పాల్సిందే

**టి మీడియా, అక్టోబర్ 8, హైదరాబాద్:**స్థానిక సంస్థల ఎన్నికల్లో అభ్యర్థులు తమ నేరచరిత్ర, ఆస్తులు, అప్పులు, విద్యార్హతలకు సంబంధించిన ఇద్దరు సాక్షులు ధ్రువీకరించిన స్వీయ ప్రకటన(అఫిడవిట్)ను నామపత్రంతో పాటు దాఖలు చేయాల్సి ఉంటుందని ఇటీవల రాష్ట్ర ఎన్నికల నియమావళి స్పష్టంగా పేర్కొంది.జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలు, సర్పంచ్?, పంచాయతీ వార్డులకు పోటీ చేసే అభ్యర్థులు నేరపరమైన పూర్వాపరాలు, సివిల్, క్రిమినల్ కేసులు, విధించిన శిక్షలు, కోర్టుల్లో పెండింగ్ కేసుల వంటి వివరాలతో పాటు తమకు సంబంధించిన స్థిర, చరాస్తులు, అప్పులు, విద్యార్హతలను విధిగా ఎన్నికల సంఘానికి సమర్పించాలి.అభ్యర్థి తనతో పాటు కుటుంబ సభ్యులైన భార్య, కుమార్తె, కుమారుడికి సంబంధించిన వివరాలను సైతం పొందుపర్చాలి.ఒకవేళ కుమార్తెకు వివాహమైతే ఆమె వివరాలు వెల్లడించాల్సిన అవసరం లేదు. కుమారుడికి వివాహమైతే కోడలి వివరాలు తప్పకుండా పేర్కొనాలి. కుమారుడు, కోడలు కుటుంబం విడిగా నివసిస్తుంటే ఆమె అవసరం ఉండదు.నామపత్రంతో పాటు అందించే ధ్రువీకరణ పత్రంలో గడిని ఖాళీగా వదిలేయరాదు. తనకు వర్తించదని, లేదా నదారత్ అని రాయాల్సి ఉంటుంది. లేదంటే నామినేషన్ తిరస్కరణకు గురయ్యే ప్రమాదం కూడా ఉంది.అభ్యర్థులు సమర్పించిన అఫిడవిట్ ప్రకారం నేర చరిత్ర, ఆస్తులు, అప్పులు ఇంకా పూర్తి వివరాలను తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం తన వెబ్‌సైట్‌లో అదే రోజు ప్రదర్శిస్తుంది. స్వీయ ధ్రువీకరణ తప్పుగా ఇచ్చినట్లు రుజువైతే క్రిమినల్ కేసు నమోదవుతుందని ఎన్నికల నియమావళి స్పష్టంగా పేర్కొంది.శాసనసభ, శాసనమండలి, పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, ఎంపీ అభ్యర్థుల నుంచి అఫిడవిట్ ద్వారా వివరాలు తెలుసుకుంటున్న ఎన్నికల సంఘం ఈసారి తొలిసారిగా స్థానిక ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాలను పక్కాగా తెలుసుకోవాలని నిర్ణయించింది.

### మొత్తం 5 విడతలుగా స్థానిక సంస్థల పోలింగ్ :

ఎంపీటీసీ, జడ్పీటీసీలకు అక్టోబర్ 23న తొలివిడత, 27న రెండో విడత ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపిన విషయం తెలిసిందే. గ్రామ పంచాయతీలకు తొలి విడత అక్టోబర్ 31న, రెండో విడత నవంబర్ 4న, మూడో విడత నవంబర్ 8న నిర్వహిస్తామని తెలిపింది. ఎన్నికల పోలింగ్ పూర్తయిన తర్వాత అదే రోజు గ్రామ పంచాయతీల ఓట్ల లెక్కింపు చేపడతారు.నవంబర్ 11న ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు జరుగనున్నట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. తెలంగాణలోని 31 జిల్లాల్లోని 565 మండలాల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు వివరించారు. 5,749 ఎంపీటీసీ, 565 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరుగుతాయని చెప్పారు. 12,733 గ్రామపంచాయతీలు, 1,12,288 వార్డుల్లో ఎన్నికలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు.

### స్థానికంలో త్రిముఖ పోరు! :

స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికారంలోని కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్?ఎస్, బీజేపీ పార్టీలు సీరియస్?గానే తలపడనున్నట్లు తెలుస్తోంది. ఎలాగైనా అత్యధిక స్థానాలు గెలుచుకోవాలని కాంగ్రెస్? పార్టీ పావులు కదుపుతోంది. బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచిన ఘనత తమదేనని వారు ప్రచార ఆర్భాటాలు మొదలు పెడుతున్నారు. కానీ బీసీ రిజర్వేషన్లపై ప్రస్తుతం హైకోర్టులో కేసు ఉంది. అక్టోబర్? 08న న్యాయస్థానం తీర్పు ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు ఉండనున్నాయి. కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ఎత్తిచూపుతూ బీఆర్?ఎస్? నాయకులు ప్రజల వద్దకు వెళుతున్నారు.
స్థానిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులెవరు? అనర్హులెవరు? - ఎస్?ఈసీ మార్గదర్శకాలు ఇవే,స్థానిక సంస్థల ఎన్నికలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం: కేటీఆర్

# రూ.లక్షా 23 వేల మార్క్ దాటిన బంగారం ధర..



**టి మీడియా, అక్టోబర్ 8, ఢిల్లీ బ్యూరో :** బంగారం కొనాలనుకునే వారికి షాక్. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారానికి డిమాండ్ పెరుగుతోంది. దీంతో బంగారం ధర దూసుకెళ్తోంది. సామాన్యులకు అందనంత ఎత్తుకు బంగారం చేరుతోంది. తులం బంగారం లక్షన్నర వైపు పరుగులు తీస్తుండటం ఆందోళన కలిగిస్తోంది.. అదే విధంగా వెండి ధరలు సైతం లక్ష 70 మార్క్ కు చేరుకున్నాయి.. చరిత్రలో ఎన్నడూ లేనంతగా బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయికి చేరాయి.. మంగళవారం పదిగ్రాముల బంగారంపై రూ.1250 వరకు ధర పెరగగా.. బుధవారం కూడా బంగారం అదే జోరుతో ట్రేడయింది. తాజాగా.. బంగారం 10 గ్రాములపై రూ.1,150 పెరిగా.. లక్షా 23వేల 170కి చేరుకుని.. సరికొత్త రికార్డును తిరగరాసింది.

**బుధవారం ఉదయం దేశీయంగా నమోదైన ధరల ప్రకారం..**

24 క్యారెట్ల బంగారం 10 గ్రాములపై రూ.1,150 మేర ధర పెరిగి.. రూ.1,23,170 కి చేరుకుంది22 క్యారెట్ల గోల్డ్ పై రూ.1,050 మేర ధర పెరిగి.. రూ.1,12,900లకి చేరుకుంది.18 క్యారెట్ల బంగారం పది గ్రాములపై రూ.860 మేర ధర పెరిగి.. రూ.92,380కి చేరుకుంది.కాగా.. వెండి ధరలు స్థిరంగా కొనసాగుతున్నాయి. వెండి కిలో ధర రూ.1,57000 లుగా ఉంది.

**తెలుగు రాష్ట్రాల్లో ధరలు..**

హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర లక్షా 23 వేల 170రూపాయలకు చేరింది. 22 క్యారెట్ల ధర రూ.1,12,900 లుగా ఉంది. కిలో వెండి ధర లక్షా 67 వేల రూపాయలుగా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ పది గ్రాముల ధర.. రూ.1,23,170 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.రూ.1,12,900 గా ఉంది. వెండి కిలో ధర రూ.1,67000 లుగా ఉంది.కాగా.. బంగారం ధరలు అన్ని నగరాల్లో ఒకే విధంగా ఉండవు. స్థానిక డిమాండ్, సరఫరా, అలాగే రాష్ట్ర పన్నులు, తదితర అంశాల ప్రకారం మారుతుంటాయి..పసిడి పరుగులకు అంతర్జాతీయంగా పలు పరిణామాలు ఊతమిస్తున్నాయని.. ఈ ధరలు మరింత పెరిగే అవకాశముందని బులియన్ మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. %ఖూ% ఫెడ్ ఈ నెలలో మళ్లీ వడ్డీరేట్లు తగ్గించవచ్చనే అంచనాలు.. ఫ్రాన్స్‌లో రాజకీయ అనిశ్చితి, అమెరికా ప్రభుత్వ షట్‌డౌన్.. జపాన్‌లో బాండ్ ఈల్డ్స్‌తో బంగారం ధరలు పెరుగుతున్నాయి..


# డేంజర్ జోన్‌లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా!

## -16 నెలల్లో 416 క్యాన్సర్ చికిత్సలు

**టి మీడియా, అక్టోబర్ 8, హైదరాబాద్ :** ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో క్యాన్సర్ రక్కసి కోరలు చాస్తోంది. రిమ్స్ ఆస్పత్రిలో నాలుగైదేళ్ల కిందటే అంకాలజీ విభాగం అందుబాటులోకి వచ్చింది. ఇన్నాళ్లు అంకాలజీ వైద్య నిపుణులు లేక క్యాన్సర్ నిర్ధారణ కాలేదు. 2024 మార్చిలో డాక్టర్ జక్కుల శ్రీకాంత్ నియామకంతో తీవ్రమైన సమస్య వెలుగులోకి వచ్చింది. గతేడాది ఏప్రిల్ నుంచి ఈ ఏడాది జులై వరకు 416 మంది క్యాన్సర్ వ్యాధిగ్రస్థులకు శస్త్రచికిత్సలు జరగడం ఆందోళన కలిగిస్తోంది.రాష్ట్రంలోని ప్రభుత్వాసుపత్రులను పరిగణలోకి తీసుకుంటే హైదరాబాద్‌లోని ఎమ్ఎ?న్?జీ తర్వాత ఆదిలాబాద్ రిమ్స్‌లోనే శస్త్రచికిత్సలు అధికంగా జరుగుతున్నాయి. ఉమ్మడి జిల్లాలోని మావల, బేల, జైనథ్, భీంపూర్, తలమడుగు, ఇచ్చోడ, ఇంద్రవెల్లి, గుడిహత్నూర్, జైనూర్, దండెపల్లి, నిర్మల్, ఆసిఫాబాద్ సహా పక్కనున్న జగిత్యాల నుంచి వ్యాధిగ్రస్థులు పెద్ద ఎత్తున వస్తున్నట్లు తేలుతోంది.

**యువతలోనూ క్యాన్సర్**

ప్రకృతి కాలుష్యం అంతగా లేని ఆదిలాబాద్‌లో క్యాన్సర్ ప్రబలడంపై ఆందోళన వ్యక్తమవుతోంది. ప్రధానంగా బాధితుల్లో యువత ఎక్కువగా ఉండటం కలకలం రేపుతోంది. 35 నుంచి 50 ఏళ్ల మధ్య వయస్కుల్లో మహిళలు 55శాతం, పురుషుల్లో 45 శాతం మంది వ్యాధి బారిన పడుతున్నట్లు తేలింది. మరణాలరీత్యా మాత్రం మహిళలకంటే పురుషుల సంఖ్యనే ఎక్కువగా ఉంటోంది.మహిళల్లో 45శాతం మృత్యువాతపడుతుంటే పురుషుల్లో 50 శాతం మంది ప్రాణాలు గాల్లో కలుస్తున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా



వ్యవసాయాధారిత ప్రాంతమే అయినప్పటికీ ప్రజల జీవన విధానంలో క్రమంగా మార్పు వస్తోంది. ప్రధానంగా ధూమపానం, మద్యపానం, గుట్కా, మత్తుపదార్థాలు తీసుకోవడంతో పాటు పంటల్లో రసాయన ఎరువుల వినియోగం పెరగడం సైతం కారణమవుతోందని వైద్యులు చెబుతున్నారు.

**కారణం ఇదేనా?**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 17లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్నాయి. 15, 20 ఏళ్ల కిందట వ్యవసాయంలో పాడి పశువుల ఉండటంతో సేంద్రీయ ఎరువులు లభ్యమయ్యేవి. ప్రస్తుతం యాంత్రీకరణకు తోడు రసాయన ఎరువుల వాడకం విపరీతంగా పెరగడంతో ఆహార పదార్థాల్లో వాటి అవశేషాలు ఉంటున్నాయి. భూమిలో పంటలకు మేలు చేసే క్రిమికీటకాల సంతతి తగ్గిపోయి. క్యాన్సర్‌లాంటి వ్యాధులు పెరగటానికి కారణమవుతుందనే అభిప్రాయం వ్యవసాయ నిపుణుల్లోనూ వ్యక్తమవుతోంది.అడవులతో మమేకమైన ఆదిలాబాద్ జిల్లా ప్రజానీకం. జీవన విధానంలోనూ మార్పు వస్తోంది. సేంద్రీయ పద్ధతిలో చిరు ధాన్యాలు, సిరి ధాన్యాలు తిన్న ప్రజలు సూపర్‌మార్కెట్లు, హోండెలివరీ ఫుడ్‌కి అలవాటు పడుతున్నారు. ప్రగతి మాటున వ్యాధులు ప్రబలడంపై ఆందోళన వ్యక్తం అవుతోంది. అభివృద్ధి అంటే అధోగతే అంటున్న పెద్దల మాటకు సమాధానం కరవు అవుతోంది.

**25 నిమిషాలకు ఓ మహిళ మృతి**

ఐసీఎమ్ఆర్? లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా ఏటా 15లక్షల మంది క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల్లో 8 లక్షల మంది చనిపోతున్నారు. ప్రతి 8 నిమిషాలకో మహిళా రొమ్ము క్యాన్సర్ బారిన పడితే 25 నిమిషాలకో బాధితురాలు చనిపోతున్నట్లు నిర్ధారణ అవుతోంది. మరి ఇది దేనికి సంకేతం. ప్రశాంతంగా ఉండే ఆదిలాబాద్ లాంటి మారుమూల ప్రాంతాల్లోనే వ్యాధి ప్రబలుతుంటే నిత్యం విషతుల్యంగా ఉండే పట్టణాల్లో పరిస్థితి ఏమిటి అంటే ఏం చెబుదాం? ఏడాదికోసారి ముందస్తుగా క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవటం ఒక్కటే వ్యాధి పెరగకుండా చేయాల్సిన పని. అంతకుమించి జీవన విధానంలో మార్పుచేసుకుంటే మినహా చేయగలిగిందేమీ లేదు.

# భర్తను హత్య చేసిన భార్య

- డిఎస్పీ వెంకటేశ్వరావు
- 5 గురు అరెస్టు రిమాండ్ కు




**టీ మీడియా,అక్టోబర్ 8,వనపర్తి :**భర్త తాగుబోతుగా మారి నిత్యం వేదింపులకు పాల్పడటంతో బాధను భరించలేక భార్యే హత్యకు పాల్పడిన సంఘటన వనపర్తి జిల్లా రేవల్లి మండల చెన్నారం గ్రామంలోజరిగింది. డిఎస్పీ వెంకటేశ్వరావు చెప్పిన వివరాలు ప్రకారం..గడ్డం నర్సింహా , పాన్ గల్ మండలం అన్నారం గ్రామం.13 న రాత్రి సుమారు 10 గంటల సమయంలో చెన్నారం గ్రామంలో పైన తెలిపిన నిందితులు అందరు కలిసి అన్నారం గ్రామంలో ఉన్న మృతుడిని చెన్నారం గ్రామం కు పిలిచి చంపినారు. ఇట్టి కేసులో పూర్వాపరాలు ఈ క్రింద తెలిపిన విధంగా కలవు..గత కొన్ని నెలలుగా మృతుడు త్రాగుడుకు అలవాటుపడి ఏ పనికి వెళ్ళకుండా ఇంటిదగ్గరే ఉంటూ తన భర్య శివలీల సంపాదిస్తున్న డబ్బులను తాగడానికి ఇవ్వమని వేధించేవాడు. మృతుడు, శివలీల ను మందు త్రాగటానికి డబ్బులు అడగగా ఆమె ఇవ్వకపోవటంతో, ఆమె ఆధార్ కార్డు, చందన బ్రదర్స్ షాప్ వారు జారీచేసిన గుర్తింపు కార్డులు గుంజుకొని ఇంట్లోకి రానివ్వకుండా బయటకు వెళ్ళగొట్టగా, ఆ రోజు రాత్రి ఆమె ఇంటి బయటనే మరియు ఆమె కూతురు దీప్తిలను తన బైక్ పై ఎక్కించుకొని చెన్నారానికి తీసుకువచ్చినాడు. అప్పటి నుంచి శివలీల చేన్నరంలోనే ఉంటుంది.దసరా పండుగ కోసమని ఆమె అన్న శశికిరణ్, తమ్ముళ్ళు గంగాధర్ మరియు లోకేష్ లు హైదరాబాద్ నుంచి రాగా, శివలీల తన భర్త వేదించే విషయాలు వారితో చెప్పగా, దానికి వారందరూ కలిసి ఇంటికి పిలిచి చంపాలని పథకం వేసుకొని, వారి పథకం లో భాగంగా మృతుడు గడ్డం నరసింహ తండ్రి నారాయణను వారి ఇంటికి పిలిచి చంపేటప్పుడు అతని అరుపులు బయటకు వినపడకుండా, అతని అత్తా పెంటమ్మ ఇంటి బయట స్పీకర్ బాక్స్ లతో భజన పాటలు పెద్దగ పెట్టి, ఇంటిలోకి ఎవరు రాకుండా కాపలాగా ఉండగా, మిగితా వారు అతనితో గొడవ పెట్టుకొని అతని భర్య శివలీల కళ్ళలో కారం పొడి చల్లి చీపురు కట్టతో, శశికిరణ్ కట్టతో తలపై మరియు వీపుపై, గంగాధర్ డంబెల్ తో ఎదలపై వీపులపై గుద్దినాడు, లోకేష్ మృతుడి ఒంటి పైన కాళ్ళతో తొక్కి లేవకుండా అనగబట్టి ఇష్టం వచ్చినట్లుగా పిడిగుద్దులు గుద్ది చంపెసినారు.ఈ హత్యకేసును చేదించడంలో కీలకపాత్ర పోషించిన వనపర్తి సీఐ, కృష్ణయ్య, రేవల్లి ఎస్సై, రజిత మరియు హెడ్ కానిస్టేబుళ్లు, నగేష్, చంద్రశేఖర్, కానిస్టేబుళ్లు, మౌలాన,ఆంజనేయులు, రామకృష్ణ,భూపాల్, మహిళ కానిస్టేబుల్, శుష్మలను డిఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో వనపర్తి సిఐ, కృష్ణయ్య, రేవల్లి ఎస్సై,రజిత, పోలీసు సిబ్బంది తదితరులు ఉన్నారు.



## 15 వేల పుస్తకాలతో...

# గ్రంథాలయం

### - ప్రతి ఒక్కరికీ ఫ్రీ ఎంట్రీ

**టి మీడియా, అక్టోబర్ 8, హైదరాబాద్ :** పుస్తకాలు మన అభివృద్ధికి ప్రముఖ పాత్ర పోషిస్తాయి. కనుక వాటిని భద్రపరుచుకోవడం ఎంతైనా అవసరం. ఈ పుస్తక జ్ఞానాన్ని భద్రపరచటానికి కొన్ని వందల ఏళ్లుగా ఎన్నో గ్రంథాలయాలు కీలకంగా వ్యవహరించాయి. అయితే నేటి తరం పిల్లలకు పుస్తకాలపై శ్రద్ధ చాలా తక్కువ. ఏదైనా విషయాలను తెలుసుకోవాలంటే సెల్?ఫోన్??, టీవీ, ల్యాప్?టాప్ వంటి వాటిపైనే ఎక్కువగా దృష్టి పెడుతున్నారు. వారిని ఎలక్ట్రానిక్? పరికరాలపైనే కాకుండా కాస్త వారి దృష్టిని మరల్చేలా చర్యలు తీసుకోవాలి. చిన్న చిన్న కథలు, పాటలు, గేయాలు వంటి అద్భుత రచనలతో వారికి పుస్తకాలపై ఆసక్తిని పెంచాలి. వారిలోనే కాకుండా ప్రతి ఒక్కరిలోనూ పుస్తక పఠనంపై శ్రద్ధను పెంచేందుకు కోఫోర్జ్? సంస్థ హైదరాబాద్? నగరంలోని హైటెక్? సిటీలో ఓ పబ్లిక్? లైబ్రరీని ప్రారంభించింది.

### 15,660 చదరపు అడుగుల విస్తీర్ణంలో

హైదరాబాద్?లోని హైటెక్ సిటీలోని ప్రణవ్? బిజినెస్ పార్క్ భవనంలోని ఎనిమిదో అంతస్తులో భారీ గ్రంథాలయం అందుబాటులోకి వచ్చింది. ప్రపంచ స్థాయి డిజిటల్ సేవలు, సొల్యూషన్స్ అందించే కొఫోర్జ్ సంస్థ కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా 15,660 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ లైబ్రరీని ఏర్పాటు చేసింది.

### ప్రతి ఒక్కరికీ ఉచిత ప్రవేశం

వయసు, విద్యార్హత, ఆర్థిక నేపథ్యంతో సంబంధం లేకుండా పుస్తక పఠనంపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికీ ఉచిత ప్రవేశం కల్పిస్తోంది. ఇక్కడ ఒకేసారి 160 మంది పాఠకులు కూర్చునే సామర్థ్యం ఉంది. నచ్చిన పుస్తకాన్ని ఎంచుకొని చదువుకోవచ్చు. ప్రతి రోజు ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు తెరచి ఉంటుంది.

### అందుబాటులో 15 వేల పుస్తకాలు

ఈ గ్రంథాలయంలో ఫిక్షన్, నాన్?ఫిక్షన్, పిల్లల సాహిత్యం, వ్యాపారం, చరిత్ర, ఆత్మకథలు, క్రీడలు, ఏఐ వంటి ఆధునిక టెక్నాలజీకి సంబంధించిన పుస్తకాలు లభిస్తాయి. ఆధ్యాత్మిక, రాజకీయం, మార్కెటింగ్, మేనేజ్?మెంట్, భాష, సినిమా, ట్రావెలాగ్ తదితర రంగాలకు చెందిన తెలుగు, హిందీ, ఆంగ్ల భాషల్లోని 15 వేల పుస్తకాలు ఉన్నాయి.

### ప్రత్యేకంగా కిడ్స్ జోన్

చిన్నారుల్లో పఠనాసక్తి పెంపొందించేలా కిడ్స్ జోన్ తీర్చిదిద్దారు. దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అత్యాధునికంగా తీర్చిదిద్దిన ఈ విజ్ఞాన భాండాగారాన్ని మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కోఫోర్జ్ సంస్థ చీఫ్ బ్రాండ్ అండ్ సస్టైనబిలిటీ ఆఫీసర్ అనురాధ సెహగల్, ఉపాధ్యక్షురాలు వర్ష, రాష్ట్ర ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికిరణ్, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నోయిడా, గురుగ్రామ్? తర్వాత మూడో పబ్లిక్ లైబ్రరీని నగరంలో ఏర్పాటు చేసినట్లు సెహగల్ తెలిపారు. పుస్తక పఠనంపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.లైబ్రరీ వల్ల అనేక లాభాలున్నాయి. ముఖ్యంగా విద్యార్థులు, పరిశోధకులు గ్రంథాలయాల్లోని పుస్తకాలను చదివి ఎన్నో కొత్త విషయాలను తెలుసుకోవచ్చు. ఇది సాధారణ పాఠకులందరికీ విజ్ఞానాన్ని పెంచుతుంది. పుస్తకాలు చదవడం వల్ల విజ్ఞానమే కాదు, వినోదాన్ని పొందవచ్చు. పిల్లలు పాఠశాలలో పుస్తకాలు మాత్రమే కాకుండా ఇతర పుస్తకాలు, కథలు, విజ్ఞాశాస్త్ర పుస్తకాలను చదివి వారి జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. పుస్తక పఠనం అందరి అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుంది.



# ఈ రెండు దగ్గు మందులు అమ్మకండి

## ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వం



మీడియా, అక్టోబర్ 8, హైదరాబాద్ బ్యూరో : రెండు దగ్గు మందులను నిషేధిస్తూ తెలంగాణ రాష్ట్ర సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. రీలైఫ్, రెస్పీఫ్రెష్-టీఆర్ అనే మందులను విక్రయించొద్దంటూ అందులో పేర్కొంది. ఈ రెండు దగ్గు మందుల్లోనూ కల్తీ జరిగినట్లు అధికారులు గుర్తించారు. వీటిని గుజరాత్‌కు చెందిన ఫార్మా కంపెనీల మెడిసిన్స్?గా పేర్కొన్నారు.

**వెంటనే అప్రమత్తమైన ప్రభుత్వం**

ఇటీవల మధ్యప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లో కోల్డ్‌రిఫ్ అనే దగ్గు సిరప్? వాడడం వల్ల పలువురు చిన్నారులు మృత్యువాత పడ్డట్లు ఆరోపణలు పెద్ద ఎత్తున వచ్చాయి. దీనిపై ప్రభుత్వం దర్యాప్తు జరుగుతోంది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అప్రమత్తమైంది. ఇప్పటికే కోల్డ్ టి రిఫ్‌ను పూర్తిగా నిషేధిస్తున్నట్టు డ్రగ్? కంట్రోల్? అడ్మినిస్ట్రేషన్ (డీసీఏ) ప్రకటించింది.

**ఎలాంటి ప్రిస్క్రిప్షన్, సిఫారసు లేకుండా**

గ్రేటర్ హైదరాబాద్? వ్యాప్తంగా పలు ఔషధ దుకాణాలు నిబంధనలను ఎక్కడికక్కడ తుంగలో తొక్కుతున్నాయి. షెడ్యూల్-హెచ్‌లో ఉన్న ఔషధాలను సైతం వైద్యుల నుంచి ఎలాంటి ప్రిస్క్రిప్షన్, సిఫారసు లేకుండా విచ్చలవిడిగా అమ్మకాలు చేస్తున్నారు. తాజాగా కోల్డ్‌రిఫ్ దగ్గు మందు తీసుకున్న కారణంగా మధ్యప్రదేశ్‌లో పదుల సంఖ్యలో చిన్నారులు మృతి చెందిన నేపథ్యంలో ఔషధ నియంత్రణ శాఖ అప్రమత్తమైంది. హైదరాబాద్? నగర వ్యాప్తంగా ఆ బ్యాచ్‌కు చెందిన అన్ని సిరప్‌లపై ముమ్మర తనిఖీలు చేస్తున్నారు.

**నిబంధనలు పాటించడం లేదు**

కొన్ని మెడికల్ దుకాణాలు నిబంధనలు పాటించడం లేదని అధికారులు గుర్తించారు. బస్తీలోని మందుల దుకాణదారుడు నెలకు 60 నుంచి 70 సిరప్‌లు విక్రయిస్తున్నాడు. సీజన్‌లో ఈ విక్రయాలు రెండు రెట్లపైనే ఉంటున్నాయి. నెలలు నిండిన పిల్లల నుంచి 5 ఏళ్ల చిన్నారులకు ఇలా షెడ్యూల్-హెచ్‌లోని మందులను విచ్చలవిడిగా వాడటం వల్ల దీర్ఘకాలంలో వారి ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

**అసలు ఏంటీ షెడ్యూల్-హెచ్?**

డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ నియమ నిబంధనల ప్రకారం షెడ్యూల్-హెచ్ మందులంటే వైద్యుని ప్రిస్క్రిప్షన్‌తో కొనుగోలు చేసేవి అని అర్థం. అర్హత ఉన్న డాక్టర్? చీటీ ఆధారంగానే విక్రయించాలి. ఇందులో దగ్గు చికిత్స కోసం వాడే మందులు ఇతర యాంటిబయోటిక్స్ కూడా ఉన్నాయి. జాబితా మొత్తం ఆన్‌లైన్‌లో ఉంటుంది.

**తస్మాత్ జాగ్రత్త మీకే ప్రమాదం**

విచ్చలవిడిగా దగ్గు మందులను వాడితే కిడ్నీలు, కాలేయంపై ప్రభావం చూపుతాయి. తీవ్రమైన మానసిక సమస్యలకు దారి తీస్తాయి. శ్వాస సంబంధిత సమస్యలు, నిద్రలేమికి దారి తీసే అవకాశాలు ఉన్నాయి. క్రమంగా జ్ఞాపకశక్తిని దెబ్బతీస్తాయి. చిన్న దగ్గు, జలుబుకు ఆవిరి పట్టుకుంటే చాలని, శుభ్రత పాటించాలని డాక్టర్లు సూచిస్తున్నారు. ఎక్కువగా ఉంటే ఆలస్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలి. చిన్నారులకు దగ్గు సిరప్‌ను సిఫారసు చేసే విషయంలో డాక్టర్లు జాగ్రత్తగా? ఉండాలని డైరెక్టరేట్? ఆఫ్? జనరల్? సర్వీసెస్ కోరింది. సాధారణంగా ఐదేళ్లలోపు పిల్లలకు దగ్గు సిరప్‌లను ఎట్టి పరిస్థితుల్లోనూ సిఫారసు చేయవద్దని కోరింది. వైద్యుల సరైన పర్యవేక్షణ వంటి అంశాల ఆధారంగానే పలు సూచనలు చేయాలని పేర్కొంది. అదేవిధంగా, వైద్యుల సలహాలను తీసుకోకుండా యథేచ్ఛగా ఇష్టం వచ్చినట్లు దగ్గు సిరప్‌ను వాడరాదని తల్లిదండ్రులకు సూచించింది.

## సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజ్కై విన్నపం

**-వెంటనే స్పందించిన మంత్రి**



**టీ మీడియా,అక్టోబర్ 8,మంథని:** మంథని పట్టణంలోని పలు ప్రధాన జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో సీసీ రోడ్డు నిర్మాణం, సైడ్ డ్రైనేజ్ పనులకు నిధులు మంజూరు చేయించాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుకు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు, మంథని రెడ్డి సేవా సంఘం అధ్యక్షుడు ముస్కుల సురేందర్ రెడ్డి వినతి పత్రం అందజేశారు. మంథని పట్టణంలోని శ్రీ అయ్యప్ప దత్తగుడి దేవాలయాల నుండి సి ఆర్ కే కాంప్లెక్స్ మీదుగా తమ్మి చెరువు కట్ట వరకు అలాగే సి ఆర్ కే కాంప్లెక్స్ నుండి ఎరుకల గూడెం హనుమాన్ దేవాలయం వరకు రోడ్డు పూర్తిగా చెడిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దేవాలయాలకు వెళ్లే భక్తులు, అలాగే జనసంచారం అధికంగా ఉండే ఈ ప్రాంతాల్లోని రోడ్ల మరమ్మతుకు డ్రైనేజీల నిర్మాణానికి సహకరించాలని ఆయన మంత్రిని కోరారు. ఈ విషయమే వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు ఇందుకు సంబంధించిన పనులపై ప్రణాళికలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంథని ప్రాంతంలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎప్పుడు మంత్రి దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే స్పందించే మంత్రి శ్రీధర్ బాబుకు ఈ సందర్భంగా సురేందర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి నిత్యవసర సరుకులు

**టీ మీడియా,అక్టోబర్ 8,ఎండపల్లి:** మండలంలోని పడకల్ గ్రామానికి చెందిన వాడ్కాపురం శ్రీనివాస్ అనారోగ్య సమస్యల వల్ల గత సంవత్సరం మరణించాడు. తనుమృతుచెందిన నాటి నుండి కుటుంబ పరిస్థితి దయనియంగా మారి జీవనోపాధి కష్టంగా మారి పేదరికంతో బాధ పడుతున్నారు. శ్రీనివాస్ కు భార్య వాడ్కాపురం శ్యామల, ఇద్దరుకూతుర్లువైశాలి13, అనన్య9 కుమారుడు రిషి వర్ధన్10 తల్లి నర్సవ్వ 65,ఉన్నారు.శ్రీనివాస్ మరణించడంతో కుటుంబం దీన స్థితిలోకి మారింది.వారి పరిస్థితిని గమనించిన అదే గ్రామానికి చెందిన,బీజేపీ నాయకులు కోదురుపాక అశోక్, అరిగేలాస్వామి మాజీఉపసర్పంచ్ లు కలిసి మృతుడు శ్రీనివాస్ కుటుంబ పరిస్థితి ని,బీజేవైఎం జిల్లా సీనియర్ నాయకులు తిరుమల ప్రమోద్కువివరించారూ.ప్రమోద్ స్పందించి తనమిత్రుడు అయిన,ఎండి బాబర్ కు తెలుపగా బాబర్ తన పుట్టినరోజు సందర్భంగా వారికుటుంబానికి నెలకి సరిపడా బియ్యం,నిత్యావసరవస్తువులు అందించివారికీ ధైర్యంచెప్పి, పిల్లలపైచదువుల కోసం కూడసహాయం అందిస్తానని మనోధైర్యాన్ని అందించిమానవత్వాన్ని చాటుకున్నారు. తదానంతరం మృతుని భార్యదాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో అరిగేలాస్వామి, కోదురుపాక అశోక్, తదితరులు పాల్గొన్నారు.





## ఇంటింటికి కాంగ్రెస్ బాకీ కార్డు

**టి మీడియా, అక్టోబర్ 8 ,చిన్న చింతకుంట :** మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంచిన్నచింతకుంట మండలం వడ్డెమాన్ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ బాకీ కార్డుల గురించి గ్రామస్థులకు వివరిస్తూ పంపిణీ చేసిన దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజల్ని మోసం చేసిందని,అమలుకు సాధ్యం కానీ హామీలిచ్చిఅధికారంలోకి వచ్చిందని,ఇప్పుడు హామీల అమలు గాలికి వదిలేసింది. కాంగ్రెస్ గ్యారెంటీ కార్డు లో చెప్పినవే బాకీ కార్డు రూపంలో ప్రజలకు అందిస్తున్నాం.గ్యారెంటీ కార్డు, బాకీ కార్డు పరిశీలిస్తే ప్రజలకు క్లారిటీ వస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు బుద్ధి చెప్తారని రైతు బంధు ఎగ్గొడుతున్నారు. రుణమాఫీ అందరికీ చేయలేదు, రైతులు యూరియా కోసం రోజుల తరబడి తిరిగే పరిస్థితి వచ్చిందని, ఆనాటి రోజులు తెస్తా అన్నారు. అందుకే రైతులను కష్టాలపాలు చేస్తున్నారు.గ్రామాల్లో ఈ రోజుకు బిఆర్ ఎస్ హాయాంలో జరిగిన మిగిలిన అభివృద్ధే, అవే ఫండ్స్ ఇప్పుడు వాడుతున్నారని ఏద్దేవా చేశారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శ

**టీ మీడియా ,అక్టోబర్ 7,మంథని:** అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన మద్దెల పోశాలు అనారోగ్యంతో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలియజేసిన ముత్తారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు దొడ్డ బాలాజీ మరియు కమాన్పూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మద్దెల రాజయ్య కాంగ్రెస్ సీనియర్ నాయకులు తాండ్ర మల్లేష్ ,లక్కం ప్రభాకర్, గట్టు సదయ్య. తదితరులు పాల్గొన్నారు.

## రెండున్నరేళ్లుగా.. నకిలీ మద్యం దందా!

**- ఎక్స్‌ట్రా న్యూట్రల్ స్పిరిట్‌ను వాడినట్లు గుర్తింపు**



**టి మీడియా, అక్టోబర్ 8, విజయవాడ :** ఇబ్రహీంపట్నంలో వెలుగుచూసిన నకిలీ మద్యంలో కిక్కిచ్చే నిజాలు వెలుగులోకి వస్తున్నాయి. దాదాపు రెండున్నరేళ్ల నుంచే అక్కడ నకిలీ దందా జరుగుతున్నట్లుగా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలోనే ఈ దందా మొదలైందని అబ్కారీశాఖాధికారులు భావిస్తున్నారు.విజయవాడ ఇబ్రహీంపట్నంలోని పాత బార్‌లో ఎక్సైజ్ అధికారులు నిర్వహించిన సోదాల్లో పెద్ద సంఖ్యలో ఖాళీ క్యాన్లు దొరికాయి. మద్యంతో నిండిన క్యాన్లు ఐదు లభ్యం అయ్యాయి. ఇక్కడ నకిలీ మద్యం తయారు చేసి, బెల్టు దుకాణాలకు తరలిస్తున్న సంగతి స్థానికంగా పలువురు వైఎస్సార్సీపీ నేతలకూ తెలుసని, ఐనా అప్పట్లో ఎక్సైజ్ అధికారులు పట్టించుకోలేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇబ్రహీంపట్నంలో బయటపడిన నకిలీ దందాకు బెంగళూరు నుంచే మద్యం సరఫరా అయినట్లు గుర్తించారు.

**నకిలీ స్టిక్కర్లను ముద్రించి సరఫరా :**

బెంగళూరుకు చెందిన బాలాజీ నుంచి అన్నమయ్య జిల్లా ములకలచెరువుకు వచ్చేది. అక్కడ మాల్ట్, కారమెల్ కలిపిన తర్వాత క్యాన్లలో రహస్యంగా ఇబ్రహీంపట్నం తరలించారు. అనుమానం రాకుండా చిన్న క్యాన్లలో మద్యాన్ని నింపి, వాటిని తిరిగి అట్టపెట్టెల్లో ఇక్కడకు తెప్పించేవారు. గోదాముల్లో సీసాల్లోకి నింపి అమ్మకాలకు పంపిస్తుండేవారు. అసలు హెలోగ్రామ్ స్టిక్కర్లను పోలిన నకిలీ స్టిక్కర్లను బాలాజీ ముద్రించి సరఫరా చేసేవాడు.సీసాలను కృష్ణా జిల్లా గన్నవరం మండలంలోని సూరంపల్లి పారిశ్రామికవాడలోని ఓ కర్మాగారంలో తయారు చేయించారు. వీటికి వేసే లేబుళ్లను అచ్చం అసలుకు తీసిపోని రీతిలో తయారు చేయించారు. హైదరాబాద్‌కు చెందిన రవి వీటిని సరఫరా చేసినట్లుగా దర్యాప్తులో వెల్లడైంది. నకిలీ మద్యం తయారీలో పెద్దగా వాసన రాని ఎక్స్‌ట్రా న్యూట్రల్ స్పిరిట్‌ను వినియోగించినట్లు గుర్తించారు. రెక్టిఫైడ్ స్పిరిట్ అయితే ఎక్కువ వాసన వచ్చి నకిలీది అని తెలుస్తుందనే దీనిని ఎంచుకున్నట్లు అనుమానిస్తున్నారు.

**నిందితులుగా 12 మంది :**

నకిలీ మద్యం వ్యవహారంపై భవానీపురం ఎక్సైజ్ పోలీసులు మొత్తం 12 మందిని నిందితులుగా చేర్చారు. %ూా%1గా అద్దేపల్లి జనార్ధనరావు, ఏ2గా అద్దేపల్లి జగన్మోహనరావులను చేర్చారు. వీరితోపాటు బాదల్ దాస్, ప్రదీప్ దాస్, బాలాజీ, రవి, కట్టా రాజు, సయ్యద్ హాజి, తదితరులను ఇందులో నిందితులుగా పేర్కొన్నారు. నిందితుల్లో ఒడిశాకు చెందిన ఇద్దరిని ఇప్పటికే ములకలచెరువు కేసులో అక్కడి ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు. జగన్మోహనరావుతోపాటు ఒడిశాకు చెందిన కార్మికులు బాదల్ దాస్, ప్రదీప్ దాస్‌లను ఎక్సైజ్ పోలీసులు మంగళవారం సాయంత్రం కోర్టులో హాజరుపర్చి న్యాయాధికారి ఆదేశాలతో విజయవాడలోని జిల్లా కారాగారానికి తరలించారు.

**వైఎస్సార్సీపీ కీలక నేతల పాత్ర :**

అయితే ములకలచెరువులో పట్టుబడిన నకిలీ మద్యం కేసులో స్థానిక నేత అరెస్టుకు రంగం సిద్ధం అవుతోంది. %ూా%1 జనార్దన్‌రావు ఒకట్రెండు రోజుల్లో లొంగిపోయే అవకాశం ఉంది. నలుగురు నిందితులను పోలీసులు నేడు, రేపు కస్టడీకి తీసుకుని మరిన్ని వివరాలు రాబట్టనున్నారు. అన్నమయ్య జిల్లా ములకలచెరువులో నకిలీ మద్యం తయారీ వ్యవవహారంలో ఎంతటి వారినైనా వదిలిపెట్టొద్దని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడంతో అబ్కారీ అధికారులు స్వేచ్ఛగా పని చేస్తున్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నకిలీ మద్యం తయారీని కొనసాగించడానికి వైఎస్సార్సీపీ నేతల నుంచి టీడీపీ నాయకుల పంచన చేరిన %ూా%1 అద్దేపల్లి జనార్దన్‌రావుకు ఇద్దరు స్థానిక నేతల అండదండలున్నట్లు ఆరోపణలున్నాయి. వారి అండతోనే కల్తీ మద్యం తయారీ యూనిట్‌ను ములకలచెరువులో ఏర్పాటు చేయడంతో పాటు బెల్టు షాపుల్లో విక్రయించినట్లు తేలింది. ఆ నేతలను పట్టుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. విదేశాల్లో ఉన్న జనార్దన్‌రావు సైతం లొంగిపోవడానికి సిద్ధమైనట్లు అధికారులకు సమాచారం వచ్చింది. ఆయన లొంగిపోయాక వైఎస్సార్సీపీ కీలక నేతల పాత్ర కూడా బయట పడుతుందని అంచనా వేస్తున్నారు. మరోవైపు ఈ కేసులో %ూా%5గా ఉన్నమాజీ నాయకుడు జయచంద్రారెడ్డి పీఏ రాజేశ్ కోసం ముమ్మరంగా గాలిస్తున్నారుఉన్నారు.

**ఆ వివరాలన్నీ డైరీలో నమోదు :**

ఈ కేసులో కట్టా నాగరాజును ములకల చెరువులో కొడాలి శ్రీనివాసరావును ఎన్టీఆర్ జిల్లాలో అరెస్టు చేశారు. వీరిద్దరినీ బుధవారం తంబళ్లపల్లె కోర్టులో హాజరు పరచనున్నారు. నాగరాజు నుంచి ఎక్సైజ్ పోలీసులు ఓ డైరీని స్వాధీనం చేసుకున్నారు. నకిలీ మద్యం తయారీ కేంద్రానికి తెచ్చిన మెటీరియల్ తోపాటు నకిలీ మద్యంసరఫరాకు ఎవరెవరు ఎంత డబ్బు ఎంత ఇస్తున్నారనే వివరాలను డైరీలో నమోదు చేసుకున్నట్లు తెలిసింది.వాటి ఆధారంగా అధికారులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఇక 20 ఏళ్లుగా జనార్దన్‌రావుతో ఉన్న పరిచయం వల్ల తన పేరిట వాటర్ ప్లాంట్ కోసం స్థలం లీజుకు తీసుకుంటానంటే సంతకం చేశానని అక్కడ నకిలీ మద్యం తయారు చేస్తున్నట్లు తెలియదని శ్రీనివాసరావు పోలీసులకు చెప్పారు. తనకు అప్పుడప్పుడు డబ్బులు పంపించేవాడని అంగీకరించారు.

## మంత్రి అడ్లూరికు క్షమాపణలు చెబుతున్నా

- మంత్రి పొన్నం ప్రభాకర్
- వివాదంపై పీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్ సమావేశం



**టి మీడియా, అక్టోబర్ 8, హైదరాబాద్:** మంత్రి అడ్లూరి లక్ష్మణ్?తో తనకున్న అనుబంధం ఎవరూ విడదీయలేరని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంత్రులు అడ్లూరి లక్ష్మణ్?, పొన్నం మధ్య తాజాగా ఏర్పడిన వివాదంపై చర్చించేందుకు నార్సింగిలోని తన నివాసంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్?గౌడ్? ఇరువురితో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో మంత్రి పొన్నం మాట్లాడుతూ, తాను అడ్లూరినీ ఏమీ అనలేదన్నారు. అడ్లూరి తనకు సోదరుడి వంటి వారని, కాంగ్రెస్?లో 30 ఏళ్లుగా తమకున్న స్నేహబంధం రాజకీయాలకు మించిందని, మా ఇద్దరి మధ్య అనుబంధం, పరస్పర గౌరవం ఎప్పుడూ అలాగే కొనసాగిందని చెప్పారు. తాను అడ్లూరి లక్ష్మణ్?పై ఎలాంటి వ్యక్తిగత వ్యాఖ్యలు చేయలేదని, మా బంధం ఎవరూ విడదీయలేరని ఆయన స్పష్టం చేశారు. మంత్రుల మధ్య సయోధ్య కుదిర్చిన వారిలో మహేష్‌కుమార్ గౌడ్‌తోపాటు మంత్రి వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, కవ్వంపల్లి సత్యనారాయణ, శివసేనారెడ్డి, సంపత్‌కుమార్, అనిల్, వినయ్ కుమార్ తదితరులు ఉన్నారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్?కు వ్యక్తిగతంగా క్షమాపణలు చెబుతున్నా. నేను ఆ మాట అనకపోయినా క్షమాపణలు చెబుతున్నా. పత్రికల్లో వచ్చిన కథనాలతో మంత్రి అడ్లూరి మనస్తాపం చెందారు. అందుకే మంత్రి అడ్లూరికి క్షమాపణలు చెబుతున్నా. అడ్లూరికి, నాకు పార్టీ సంక్షేమం తప్ప మరో లక్ష్యం లేదు, కాంగ్రెస్? నేతలమంతా ఐక్యంగా సామాజిక న్యాయం కోసమే పని చేస్తాం." - మంత్రి పొన్నం ప్రభాకర్?అట్టడుగు స్థాయి నుంచి వచ్చిన వ్యక్తిగా, బీసీ వర్గానికి చెందిన నాయకుడిగా, తనకు ఎవరిపైనా అలాంటి అభిప్రాయం లేదని మంత్రి పొన్నం అన్నారు. అయితే కొంత మంది రాజకీయ దురుద్దేశంతో తన వ్యాఖ్యలను వక్రీకరించి, వాస్తవానికి భిన్నంగా ప్రచారం చేశారని పేర్కొన్నారు. దీంతో ఏర్పడిన అపార్థాల వల్ల అన్నలాంటి వారైన అడ్లూరి లక్ష్మణ్? కుమార్? మనసు నొచ్చుకుందని తెలిసి తీవ్రంగా చింతిస్తున్నానని తెలిపారు. కాంగ్రెస్? పార్టీ సిద్ధాంతాలను బలోపేతం చేయడంలో, రాహుల్? గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం సాధనలో ప్రజల అభ్యున్నతికై ఇద్దరం కలిసి కృషి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు. తాను పార్టీ లైన్ దాటిపోయే వ్యక్తిని కాదని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తెలిపారు. ఈ ప్రకటనతో పొన్నం, అడ్లూరి మధ్య వివాదం ముగిసిందని కాంగ్రెస్ నేతలు తెలిపారు.

**అసలేం జరిగింది**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఓ సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్? మరో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ను ఉద్దేశించి వ్యాఖ్యలు అన్నట్లు సోషల్ మీడియాలో వచ్చాయి. దీనిపై మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ఓ వీడియోను విడుదల చేశారు. తనపై మంత్రి పొన్నం అనుచిత వ్యాఖ్యలు చేశారని, మారకపోతే జరిగే పరిణామాలకు ఆయనే బాధ్యత వహించాలని ఆ వీడియోలో ఆగ్రహం వ్యక్తం చేశారు. నేను మాదిక సామాజికవర్గంలో పుట్టడం నా తప్పా అంటూ అసహనం చెందారు. ఈ ఇద్దరూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాకే చెందిన మంత్రులు కావడం విశేషం.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులను మింగేసిన గ్యాంగ్

**- బ్యాంక్ లొసుగులే ఆసరా**




**టి మీడియా, అక్టోబర్ 8, సూర్యాపేట :** అనారోగ్యంతో ఆస్పత్రిపాలై అప్పులు చేసి బిల్లులు కట్టారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహాయం కోసం దరఖాస్తు చేసుకున్నారు. అయితే పెద్ద మనసుతో రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన నిధులను అర్హులకు అందకుండా మధ్యవర్తులే కాజేశారు. బ్యాంకు లొసుగులను ఆసరాగా చేసుకుని ఏకంగా లబ్ధిదారుల చెక్కుల్లోని సొమ్మునే వేరే బ్యాంకు ఖాతాల్లోకి మళ్లించారు. ఈ ఘటన సూర్యాపేట జిల్లాలో చోటు చేసుకుంది. జిల్లాలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల కుంభకోణానికి పాల్పడిన 8 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు.సీఎం సహాయనిధిని ఎవరో విత్? డ్రా చేశారు? : సుర్యాపేట జిల్లా మేళ్లచెరువు మండలం రామాపురానికి చెందిన మద్ద వెంకటేశ్వర్లు అనే వ్యక్తి పక్షవాత బాధితుడు. 2023 సంవత్సరంలో సీఎం సహాయనిధి కోసం వెంకటేశ్వర్లు దరఖాస్తు చేసుకున్నాడు. ఆయన పేరుతో సీఎం సహాయనిధి కింద రూ.2 లక్షల 50 వేలు మంజూరు అయ్యాయి. బాధితుడైన వెంకటేశ్వర్లుకు ఈ విషయం తెలియదు. ఈ క్రమంలో తన పేరుతో వచ్చిన సీఎం సహాయనిధిని ఎవరో విత్? డ్రా చేశారని బ్యాంకు ద్వారా వెంకటేశ్వర్లు తెలుసుకున్నారు. ఈ మోసంపై స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు బాధితుడు.మరొకరి బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు వేసి వాటిని డ్రా చేశారు : మద్ద వెంకటేశ్వర్లు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు సూర్యాపేట జిల్లా మేళ్లచెరువులో సీఎంఆర్ఎఫ్ కుంభకోణాన్ని చేధించారు. మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డి వద్ద పీఏగా పని చేస్తున్న పులిందిండి ఓంకార్, కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న పెండెం వెంకటేశ్వర్లు సీఎం సహాయనిధి చెక్కుల ద్వారా మంజూరు అయిన నగదు కాజేశారని పోలీసులు గుర్తించారు. బాధితుల చెక్కులను తమ వద్దే పెట్టుకుని అదే ఇంటి పేరు ఉన్న మరొకరి బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు వేసి వాటిని డ్రా చేశారని విచారణలో తెలింది.త్వరలోనే వారిని కూడా అరెస్టు చేస్తాం : సీఎంఆర్ఎఫ్ కుంభకోణానికి పాల్పడిన 8 మంది నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.7 లక్షల 30 వేల నగదు, 44 చెక్కులు, 6 సెల్ ఫోన్లు, 6 బ్యాంక్ పాసు పుస్తకాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల దుర్వినియోగంలో మరికొందరు పాత్ర ఉందని జిల్లా ఎస్పీ నర్సింహా తెలిపారు. త్వరలోనే వారిని కూడా అరెస్టు చేస్తామని ఆయన చెప్పారు. ఇంకా ఎవరైనా బాధితులు ఉంటే ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని కోరారు. ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



## మంత్రి శ్రీధర్ బాబుకి పాలాభిషేకం

**టీ మీడియా అక్టోబర్8, మంథని:**

బుధవారం రోజున మంథని అంబేద్కర్ చౌరస్తాలో మంథని పూసల సంఘం ఆధ్వర్యంలో మంథని పూసల సంఘం భవన నిర్మాణానికి 20 లక్షల రూపాయలు కేటాయించినందుకు గాను మంత్రి శ్రీధర్ బాబు గారికి మంథనిపూసల సంఘం పాలాభిషేకం చేశారు ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు గుంటుపల్లి సమ్మయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాలను ఆదుకున్న ఘనత ఒక శ్రీధర్ బాబుకి దక్కుతుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పూసల సంఘం తాజా మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ గుంటుపల్లి సమ్మయ్య పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు పొదిల కుమారస్వామి ప్రధాన కార్యదర్శి ముద్రకోలా తిరుపతి ఉపాధ్యక్షులు పట్టం తిరుపతి మంథని పూసల సంఘం ప్రధాన కార్యదర్శి కావేటి సమ్మయ్య కోశాధికారి కావేటి శ్రీనివాస్ కార్యదర్శి చేని రవి గుంటుపల్లి సతీష్ కావేటి పెద్ద సమ్మయ్య కావేటి సారయ్య కావేటి రాంబాబు ముద్ర కోలా రమేష్ లు తదితరులు పాల్గొన్నారు.